Regd No. N. 45 / M 3813

ఏడిపత్రిక ౦-౧-౦

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ [illegible] చిత్రభాను ఆషాఢ శు॥ ౧౫ (౨౧-౧౦-౧౩౫౧ ఫ.) సోమవారము ● సంచిక ౫౮





# న్యూగినీ బూనాలో జపానుసేన దిగినది

## రష్యాలో మూడుచోట్ల రష్యను సేనల తిరోగమనము

## ఈజిప్టులో బ్రిటిషు సేనల పురోగమనము

జూలై ౨౦వ తేదినుండి ౨౫వ తేదివరకు నానా కేంద్రములనుండి పంపబడినట్టి యుద్ధవార్తలీక్రింద విమర్శించబడుచున్నవి.

### బర్మా

బర్మాలో జపానువారి యుద్ధపరికరములను యుద్ధసామగ్రులను ధ్వంసముచేయు నుద్దేశ్యముతో బ్రిటిషువిమానాలుచేయుచున్న దాడులు అప్పుడప్పుడు జరుగుచునేయున్నవి. జూలై ౨౨వ తేదిన అరకాను సముద్రతీర ప్రాంతములో పడవలపైన మరియు అక్యాబు రేవుకుత్తరంలో కాలాడిన్ నదిపై నుండిన స్టీమరుపైనను, మాయూ నదిపైనుండు రెండు మోటారులాంచీలపైనను బాంబులను వేసినవి.

### చైనా

చైనాలో జపానీయులాక్రమించిన చోట్లలో జపానీయుల సేనలకు సంబంధించిన వస్తువులపై అమెరికావారి విమానాలు దాడులను చేయుచున్నవి. జూలై ౧౯వ తేదిన క్యాంటనుపైనను, ౧౮వ తేదిన [illegible] జపానీయ సేనయొక్క ప్రధాన కార్యాలయముపైనను బాంబులు వేయబడినవి. [illegible]

[illegible]

### ఆస్ట్రేలియా

[illegible]

### ఈజిప్టు

[illegible]

### రష్యా

[illegible]

### బ్రిటను, జర్మనీలపై విమానాల దాడులు

[illegible]

### యుగోస్లావియా పూర్వపు [illegible]

[illegible]

### డెన్మార్కు నౌకలకు హెచ్చరిక

[illegible]

### అమెరికాలో ఎల్లికాట్ నగరం వద్ద [illegible]

[illegible]

# యుద్ధానంతరం ప్రపంచశాంతికి, అభివృద్ధికి స్థిరమైన ఏర్పాట్లు

## అమెరికా విదేశాంగమంత్రి వివరణ

జూలై ౨౩వ తారీఖున అమెరికా విదేశాంగమంత్రియైన కార్డెలుహల్లుగారు అమెరికా ప్రజలకు రేడియోలో ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి:-

[illegible]

### నౌకావిఘాతలు

[illegible]

# ఇండియాకు బ్రిటను రాజ్యాధికారం వదలుట

## అసలుసంగతి అదికాదని మహాత్ముడనుట

"హరిజన్" పత్రికలో గాంధిమహాత్ముడు "సరియైనప్రశ్నలు" అను శీర్షిక క్రింద ఈ దిగువప్రశ్నలకు సమాధానములిచ్చినారు:—

౧- ఒక్కొ సొంతములో ఆయుధాలతో యుద్ధం జరుగుచున్నందున అహింసకుఆస్కారము లేనప్పుడు ఇండియాలో ఉండుటకుఅంగీకరించబడిన విదేశీయసేనలపై దురాక్రమణజరిగినచో అహింసాత్మకప్రతిఘటనకు వీలుండునా?

౨- ఇండియాస్వాతంత్ర్యము ఆయుధ బలముమీదఆధారపడవలసిఉన్నచో ప్రస్తుతపరిస్థితులలో ఈఆయుధాలు బ్రిటిష్, అమెరికా రాజ్యాలఅధికారముక్రింద ఉన్నందునఇండియాలో కనీస సముద్ధంసాగుచున్నంతకాలమునిజమైనస్వాతంత్ర్యము ఉండగలదా?

౩- "ఒడంబడిక" షరతులు ఎట్లున్నను బ్రిటను అమెరికాలయుద్ధయంత్రము ఇండియాలోపని చేస్తున్నంతకాలము భారతీయులుదేశరక్షణలో అల్పభాగముమాత్రమే గైకొనవలసి ఉండదా?

౪- మాటవరుసకు బ్రిటిషువారు నైతిక కారణాలవల్లకాక ఇపుడుమట్టుకు రాజకీయంగాను, యుద్ధతంత్రదృష్టితో కొంతప్రయోజనముసాధించుటకు ఒక 'ఒడంబడిక' చేసుకొని దానిషరతుల క్రింద విస్తారమైనసైన్యమును ఇండియాలోనిలిపి యుంచినచో తర్వాతసేనలను తొలగించుట ఎట్లు?

౫- ఇండియాస్వతంత్రరాజ్యమని ప్రకటించుటకు బ్రిటిషువారినిఒప్పించుటకు అక్ష రాజ్యాలసేనలు ఇండియాలోప్రవేశించుటకుజర్మనీ జపానులతో సుభాస్‌బాబు ఒడంబడిక చేసుకొన్నారనుకొందము అప్పుడు క్రిందటిప్రశ్నలో తెలుపబడినపరిస్థితివంటిదే ఏర్పడదా?

౬- మౌలానాగారు చెప్పినట్లు దేశరక్షణ అంటే సాయుధరక్షణఅని కాంగ్రెసు నమ్ముచున్నదనుకొందము అప్పుడు, బలవంతుడయినదురాక్రమణపరుని ప్రతిఘటించుటకు తగినంతబలము స్వతంత్రభారతదేశానికిఉండునా? ఇండియాకు ౪౦౦౦ మైళ్లసముద్రతీరమునుండి నౌకాబలము, నౌకానిర్మాణపరిశ్రమలేనప్పుడు సాయుధరక్షణ ఎట్లుసాధ్యమగును—

౭- బ్రిటిషువారుఇండియాను స్వతంత్రరాజ్యమని ప్రకటించినను ఇండియాఇప్పుడు చైనాకు ఏ మాత్రము సహాయము చేయగలదు?—

### ప్రత్యుత్తరాలు

పైప్రశ్నలకు మహాత్ముని జవాబులు ఇట్లున్నవి.—

(౧) మొదటిప్రశ్నలో చూపబడినలోపము కాదనవీలులేదు. ఇంతకుముందుకూడదీనిని నేను ఒప్పుకొన్నాను—స్వతంత్ర భారతదేశముమిత్రదేశపు సేనలను సహించుచున్నదనుటలో అదొకలోపము—జాతియావత్తు అహింసాత్మకముగా నున్నదని ఎప్పుడును నేననలేదు— ఏమాత్రపు భాగము ఇట్టున్నదో సరిగాచెప్పగలుగుట అసాధ్యము—దండయాత్రాపరులను ప్రతిఘటించగలిగినంతగా బలిష్ఠమైనఅహింసను ఇంకనుఇండియా ప్రదర్శించలేదు మనము అబలమును పెంపొందించుకున్నచో ఇదివరకెన్నడో స్వరాజ్యము సంపాదించుకొని యుందుము—ఇండియాలో సేనలనుంచుటఅనుప్రశ్నరాకపోయియుండును—

మనపరతులోని క్రొత్తదనముగమనించదగినది స్వతంత్రభారతదేశానికి అధికారమునుఅప్పగించి బ్రిటిష్‌వారు వెళ్ళిపోవలెననిమనము అడుగుటలేదు. ఎందుకనగా బ్రిటనుఅధికారమును ఇచ్చివేయగలపార్టీ ఏదియు ఇండియాలోలేదు- బలమును యిచ్చేవిశ్వాసము మనకులేదు—కాబట్టి మనము ప్రదర్శించబోవుబలముమీదఆధారపడియున్నదని భావించలేదు. బ్రిటనువలన అపచారానికిపాల్పడినమనము స్వరాజ్యమువచ్చినతర్వాత ఏమిచేదుమనే ప్రశ్నతో సంపర్కములేకుండ బ్రిటనుఇప్పుడున్యాయముగా చేయవలసినదానినిచేయవలసినదిగామనము కోరుచున్నాము- బ్రిటను తీసుకొన్న సొత్తును సొంతదారుకు ఇచ్చివేయవలెను—సొంతదారుఆసొత్తును నిలుపుకొనగలడా లేదా అనుసంగతివదలిపెట్టవలెను-

అందుకే ఈసందర్భములో నేను "అరాజకము" అనేమాటవాడవలసివచ్చినది—చాలగొప్పనైతిక కృత్యమువల్ల బ్రిటన్‌కునైతికబలము కలిగి విజయము తథ్యమగును- ఇండియాలేకపోతే బ్రిటనుకు పోరాడవలసిన అగత్యముఉండునా అంటే అదిలేదనంటి- బ్రిటిష్ మర్యాదకొరకు ఇండియాదేశము పణముగా ఉన్నదనిన నావాదములో బలముపోవచ్చునుగాని న్యాయము ఎక్కడికిని పోదు-

సంగతిసందర్భాలు ఇవికాబట్టి నాన్యాయము మర్యాదలలోపమునుగమనించి సర్దుకొనవలెను మిత్రరాజ్యసేనలుపోవుటచేతగాని మిత్రరాజ్యాలు ఓడిపోవుటలనిశ్చయమైతే, అప్పుడు నామీదకపటత్వముఆరోపించవచ్చును- పరిస్థితులబలంవల్ల ఈసవరణచేయబడినది- ఇందలి లోపానికిమూడా పరిస్థితులేకారణము- కాబట్టి మిత్రరాజ్యసేనలు ఇండియాలోఉన్నంతకాలము దురాక్రమణను అహింసతో ప్రతిఘటించవీలులేదు- ఎందువల్లనగా అప్పుడుసేనలుమనమీద పూర్తిగా అధికారము కలిగియున్నవి- నాషరతుక్రింద ఇవి దేశప్రజల అదుపులోబడి పనిచేయును-

౨- బ్రిటిష్‌ప్రకటన చిత్తశుద్ధితో జరిగినట్లయితే సేనలుఉన్నంతమాత్రముచేత నిజమైనస్వాతంత్ర్యానికి భంగముకలుగనక్కరలేదు-

గతయుద్ధములో ఇంగ్లీషుసేనలు ఫ్రాన్సులో పనిచేయునప్పుడు ఫ్రెంచివారు వేరు విధముగా భావించిరా? నిన్నటిదాకా అధికారి సేనునాషరతుల మీద నాయింట్లో నాతో సమానంగా ఉండేడవని న అతడుఉండుటవల్ల నాస్వేచ్ఛకుభంగము కలుగదు పైగానాఒప్పుమీద అతడుఉండుటవల్ల నాకులాభముకూడాకలుగవచ్చును-

౩- ఈ పరాలీక సందర్భములో నా యుద్దేశ్యాలు మనదేశరక్షణకుగాని, ఆత్మరక్షణకుగాని ఈసేనలుమనకు అవసరము- ఇవిఇండియానుండి వెళ్ళిపోయిన మనము ఏదోఒకవిధముగా తంటాలు పడుదుము- అప్పుడుఅహింసాపద్ధతిలోనే దేశరక్షణసన్నాహాలు జరుపుదుము- మన అదృష్టము బాగున్నచో మిత్రమండలిఇండియానుండి వైదొలగినతరువాత వారుఇండియాకువచ్చుట మనకుఇష్టములేకున్నప్పటికిని జపానువారుముఖ్యముగా గ్రహించుచున్నచో వారికిఇండియాలో ఉండవలెననుబుద్ధి పుట్టకపోవచ్చును. బ్రిటిషుఅధికారులు స్వేచ్ఛగానైతొలగినను లేక నిర్బంధము మీద ఇండియాను వదలిపెట్టినను ఆతరువాతఏమిజరుగునో నిర్ధారణగా చెప్పలేము-

౪- బ్రిటిషువారుమర్యాదస్థులనియే మనం భావించవలెను- ఇప్పుడువారిని మనము వెళ్ళగొట్టుచున్నట్లు వారుభావించరాదు- వారు ఇదివరలో తెలిపినవాగ్దానాలను సఫలముచేసుకొనుటకే ఇట్లుచేయవలెను- వారుమనవిశ్వాసమునుపొందగలరని నాకు మనము హింసతోనో, అహింసతోనో బ్రిటిషువారిని నిర్బంధించి వారిచేత వాగ్దానాలు సఫలముచేయించవలెను-

౫- బ్రిటిషువారు ఇండియాతో ఒడంబడిక చేసుకొని ఇక్కడ సైన్యాలనువృద్ధిచేసుకుంటున్న పరిస్థితికి, సుభాస్‌బాబు జపాన్, జర్మనీతో ఒడంబడిక చేసుకునే పక్షంలో పరిస్థితులకును ఉత్తరదక్షిణములకుమధ్యనున్నంతభేదమున్నది- నాసూచనలు బ్రిటిషువారితో సంబంధించినవి- ఇప్పుడును భోస్‌బాబు, బ్రిటిషర్లను వెళ్ళగొట్టుటకు జర్మన్ సేనలసహాయముతీసుకొనవచ్చును- ఇండియాను బానిసత్వమునుండి విడిపించవలసిన బాధ్యత జర్మనీకిలేదు- అందువలన సుభాస్‌బాబు యత్నాలవల్ల ఇండియాస్థితి, ముల్లుతీసి, గడ్డగుచ్చినట్లు అగును- ఇప్పటికీ ఈ తేడా మీకు స్పష్టముగా తెలిసినదనుకుందును—

౬- ఆయుధాలఅవసరములేకుండా ఒకదేశము,తనను తానురక్షించుకొనగలుగునని నేనువిశ్వసించుచున్నాను- గాని,మౌలానాగారు ఈవిషయములో నాతో ఏకీభవించుటలేదు- అహింసాపద్ధతులలో స్వదేశరక్షణ సాధ్యపడునను పద్ధతిమీదనే ప్రణాళిక ఆధారపడియున్నది-

౭. చైనాకుమనము ఏవిధముగా సహాయము చేయుటకు మిత్రమండలిసమ్మతించునో- అట్లేమనము సహాయపడుచున్నాము- కాని, ఇండియా స్వాతంత్ర్యము లభించినప్పుడు అదిచైనాకు కావలసినంతమంది మనుష్యులను, దానికి కావలసిన సామగ్రిని సరఫరాచేయును- ఇండియాకూడా ఆసియాఖండములో ఒకభాగముకనుక దానికి చైనాతో అనేకవిధాలుగా సంబంధాలుండును- ఇప్పుడుమిత్రమండలివారు ఈసంబంధాలను సంపూర్ణముగా వినియోగించుకొనలేదు- స్వతంత్రభారతదేశము ఏదోఒకరీతిగా చైనాకు సహాయముచేయునో దానిచేత చైనాకు న్యాయముచేయునో లేదో, సంగతి ఎవరెరుగుదురు?"

# భారతదేశ రక్షణకు సంపూర్ణస్వాతంత్ర్య అవసరము

## వాల్చంద్ హీరాచంద్‌గారు నొక్కిచెప్పుట

బొంబాయి జూలై ౧౯

"విదేశీయదురాక్రమణపరులీదేశంలో ప్రవేశించకుండ ఎట్లు స్వతంత్రభారతదేశము ఆపగలుగునన్నదే ఇప్పుడీదేశములో ఆలోచించవలసిన ముఖ్యసమస్య—మన అందరికిని సమానశత్రువులయినవారిబారినుంచి మనలను తప్పించి, మన అందరియోగక్షేమాలనురక్షించుటకై కావలసిన యుద్ధసన్నాహాలను వృద్ధిచేయగలశక్తి ఇప్పుడు కావలసియున్నది—నిజమైన భారతదేశముమాత్రమే అట్టిశక్తినిదేశస్థులలో పుట్టించగలదు—కనుక భారతదేశసహాయమును పొందుటకు ఇంగ్లాండు కోరుచో అటువంటిశక్తినిదేశములో పుట్టించగలిగేవ్యక్తితో సంఘర్షణకు రాకూడదు—నిజమైనఅధికారమును భారతీయులకీయవలెను" అని అఖిలభారతపత్రికా రచయితల స్థాయిసంఘమువారికిని, అధ్యక్షునికిని తాజ్‌మహల్ హోటలులో నిన్న రాత్రి వాల్చందు హీరాచందుగారు విందుచేసినసందర్భంలో ఉపన్యసించుచు చెప్పిరి-

వాల్చందుహీరాచందుగారు ఇంకను ఇట్లుచెప్పిరి—"భారతదేశరక్షణ విషయములో బ్రిటిషుప్రభుత్వంవారి భవిష్యద్వ్యాఖ్యలెట్లున్నను, ఈదేశపువ్యాపారస్థులు రెండుప్రధానసత్యములను గమనించుచుండవలెను—భారతదేశపుపశ్చిమసరిహద్దుమధ్యస్థమైన ప్రదేశములో భారతదేశానికిఅఖండమైనసర్వాధికారమున్నచే ఈదేశపు ఆర్థికసంపదసంపూర్ణంగా వికసింపగలదు- ఆర్థిక విషయాలలో ఇట్టిస్వాతంత్ర్యమేగాక ప్రపంచములోగల ఇతరస్వతంత్రదేశాలతోపాటు సమాన సంబంధములుగలవారుగా ఉండవలెను- భారతదేశములోని వార్తాపత్రికలు భారతీయుల హక్కులకుప్రతికూలముగా జరిగే చర్యలనన్నిటిని ఖండించుచునేయున్నవి- ముందుకూడా అట్లేఖండించుచు పోరాడగలవనుటకు నాకెట్టి సందేహములేదు-

"ఈదేశములోమనదేశస్థులందరిభక్తి ఈదేశ పరిశ్రమలనురక్షించుటకును, వీటికిభంగముకలిగించుచున్న విజాతీయసంస్థలనుప్రతిఘటించుటకును వినియోగపడవలసియున్నది- ఇటువంటిసమయములో ఎవరోవ్రాసిపెట్టినప్రణాళికలను ఆచరణలో పెట్టేఅధికారముమాత్రమేమనదేశీయులకు ఇచ్చుటనాలాంటి హానికరమైన విషయమని నేనుతలచ భావించుచుందును- ఆస్ట్రేలియా, కెనడాలు తమ నౌకా పరిశ్రమను వృద్ధిచేసికొనుచు ఉండగామనపరిశ్రమకు అట్టిఅవకాశముయివ్వక పోవుటకుపదకలమునిమిత్తముపనితో మనలనుసంతృప్తిపడనిఇతరులుగోరుచుండుటకు కారణమేమి? మనదేశములో నౌకానిర్మాణపరిశ్రమలు అద్భుతముగా వృద్ధియయియున్నచో మనతీర రక్షణమును మనంచేసుకొనుటయేకాకుండ యుద్ధములోమనపక్ష విజయమునుకూడా దక్కవిశ్వాసముతో ఆశించగలిగియుండేవారమని నేనుమీకు చెప్పవలెనా? ప్రాచ్యదేశము అంతర్జాతీయపరిస్థితిలోనే, అందువల్లమహోన్నతమైనమార్పు కలిగియుండేది-

## గ్రంథాలయవార్షికోత్సవము

మహబూబాబాదు (ఓ-వి-)౧౦-౧౧-౫౧ఫ

ఈకోజు శ్రీకృష్ణగ్రంథాలయ చతుర్థవార్షికోత్సవము స్థానిక న్యాయవాదులగు మౌల్వీ అహమదు మొహియొద్దీన్ గారి అధ్యక్షతన గ్రంథాలయావరణమందు జరిగినది.

కుమారు ౫-౩౦గంటలకును. లక్ష్మీనారాయణగారి జాతీయ ప్రార్థనగీతములతో కార్యక్రమము ప్రారంభింపబడినది.

వార్షికోత్సవ కార్యదర్శిగారగు శ్రీ కన్నెకంటి సత్యనారాయణమూర్తిగారు వార్షికనివేదికను సభ్యులకు చదివి వినిపించి సభ్యుల ఆమోదమును బడయుచు, అధ్యక్షులగు శ్రీ వనం కృష్ణమూర్తిగారియొక్కయు కార్యదర్శియగు అప్పా వెంకటరాజయ్యగారియొక్కయు సేవను చాల ప్రశంసించుచు ముగించిరి.

తదుపరి అధ్యక్షులగు శ్రీ వనం కృష్ణమూర్తిగారు, శ్రీ భువనగిరి నారాయణగుప్తగారు, మరి (?) రావయ్యగారును గ్రంథాలయాభివృద్ధి మరియు దానికి చేయవలసిన సేవలను గురించి కూలంకషముగా ఉపన్యసించిన పిదప అధ్యక్ష పీఠమునుండి ఇతర వార్షికోత్సవానంతరం కీర్తిశేషులయిన వారిని గురించిన తీర్మానము ప్రతిపాదింపబడి దానిని సభ్యులందరు లేచి నిలబడి తమ ఆమోదమును తెలిపిరి.

తర్వాత గ్రంథాలయ ప్రస్తుత నిలయము గ్రంథాలయోపయోగ్యముగ పునర్నిర్మాణము చేయుచు నిలయమును శాశ్వతముగా గ్రంథాలయమునకు దానము చేయవలయునను తీర్మానము కార్యదర్శి అప్పా వెంకటరాజయ్యచే ప్రవేశపెట్టబడగా సభ్యులందరును ఆమోదించిన సభయందు ఉపస్థితులయియున్న శ్రీయుత గంధ నారాయణ [జమీందారు పైడిపల్లి] గారికి అధ్యక్షులగు శ్రీయుత వనం కృష్ణమూర్తిగారిచే సదరు తీర్మానమందచేయుచు పుష్పమాలాలంకృతులను చేసిన పిదప శ్రీరావులరంగారెడ్డి దేశముఖు మొదలగు వారు సభలో తీర్మానమును కార్యరూపమునకు తేవలసినదని భవనము త్వరగా నిర్మించి ఒసంగవలయునని కోరుచు తీర్మానము బలపరుచుటచే శ్రీ నారాయణరావుగారు తమ అంగీకారతను, మరియు ప్రజాహితసంస్థలయందు వారికిగల అభిమానమునకు నిదర్శనముగ ౩కవేల రూపాయిల వ్యయముతో భవనము నిర్మించియిచ్చెదమని వాగ్దత్తము చేసి సభ్యుల కృతజ్ఞతకు పాత్రులయిరి.

తదనంతరం గ్రంథాలయాభివృద్ధికొరకు కొన్ని తీర్మానములు ప్రవేశపెట్టబడి ఆమోదించిన తర్వాత అధ్యక్షులగు మౌల్వీ సాహెబుగారు గ్రంథాలయోపయోగమును, మరియు ప్రభువుల కర్తవ్యమును గురించి అద్భుతోపన్యాసమును సంగుచు శ్రీ నారాయణరావుగారు చేసిన భూమివిరాళము మరియు వారియొక్క విశాలభావమును చాలా ప్రశంసించిరి.

వార్షికోత్సవ కార్యదర్శియగు శ్రీ కన్నెకంటి సత్యనారాయణమూర్తిగారు సభాధ్యక్షులకును సభ్యులకును మరియు వార్షికోత్సవమున విరాళములొసంగిన దాతలకును కృతజ్ఞతను తెలిపిన పిదప కార్యసంఘపక్షమున అప్పా వెంకటరాజయ్య కార్యదర్శి వార్షికోత్సవ ప్రయత్నములు సలిపి జయప్రదముగా కొనసాగించినందులకు వార్షికోత్సవసంఘాధ్యక్షులగు శ్రీ చెవ్వూరి గోవిందరావుగారు సభలు కార్యదర్శి కన్నెకంటి సత్యనారాయణమూర్తిగారికి తదితర సభ్యులకు కృతజ్ఞతను తెలిపిరి. శ్రీ గంధ నారాయణరావుగారు గౌరవ అధ్యక్షులుగను నూతన కార్యవర్గమును ఎన్నుకొనిన పిదప సభ్యులందరికి తేనీటి సత్కారమొసంగి సుమారు ౬-౫౦ని సమాప్తము చేసిరి.

---

## జోగిపేట
### ఆర్యసమాజ ప్రధాన్, మంత్రిగారల అరెస్టు

[మా- వి-]

౨౩-మే తారీఖు ఆర్యసమాజ వార్షికోత్సవ సందర్భమున జరిగిన పండిత నరేంద్రగారి స్వాగతవిషయమున తర్వాత పైవారి మొదటివారికొకరు స్థానిక పోలీసువారి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరుగారు ప్రధాని బి-యం- గుప్తగారిని మంత్రి గోవిందరావుగారిని నిలిపించి అరెస్టుచేసిరి. ప్రధానిగారు అదిలాబాదుకాదే, స్వాగతమని తెలిపినవుడిన దానిని మీరు స్వాగతము అంటారే కాని దానికి నేను ముమారికి మొదటి సర్కారీ ఖానూనలో బాలామున అనిఅంటాను అనిరి- తర్వాత తెలుసుకున్నారా ౧౧ ఆలీఫ్ పైజమానతుపై విడుదల చేసిరి- స్థానిక న్యాయస్థానములో చాలా ఆయ్యా ౧-౨ మహా దేవరు పేషీ ఇయునైపడి ౧౦౦ జమానతుమున్సిపాల్టీ తో విడుదల చేసి-౦౩ గారు తేదీ పేషీ వాయిదా వేయబడినది-

---

## రాజపేట మాదుగుల మొర

పరకాలకు పరిసరములో నున్న రాజపేటల సగ్రామములో నివసించు మాదుగులకు ఆరునెలల క్రింద క్రొత్తగా అప్రాంతమునకు వచ్చిన పోలీసు ముంతలింగారిచల్ల కలిగిన తరమైన సేకలచే యివ్వబడిన బాధలుకలుగుచున్నటులు, బిళ్లోల దారులు కొనున్నను ఇట్టి సేవలు వారికి చేయవలసినవ్వుచున్నదనియు పోలీసు మొహతెమీం వారికిని, పోలీసు కొత్వాలు సదర్ సాహెంగారికిని, అవ్వల్ తాలూకాదారుగారికిని విజ్ఞప్తులు పంపుకొనబడినట్లు తెలిసినది కరీంనగరం జిల్లా ఆంధ్రమహాసభాధ్యక్షులవారికిని, హైదరాబాదునగరములో ఆంధ్రమహాసభస్థాయిసంఘమువారికిని ఇదేవిధముగ విజ్ఞప్తులు పంపుకొనబడినవి-

---

*Letters to the Editor*

### ఉర్దులో పటేల్ పట్వారీల దప్తరాలు

౨౦౦ సంవత్సరముల క్రిందట ప్రభుత్వ కచహరీ అగు మాస్తావరకు అంతగా తెలుగుచదివే వారే ఎక్కువవుండిరి- ఉర్దు చదివినవారైనా ఆఫీసు కచహరీలలో నియమించుమన్నారు- బాలికలందరూ ఉర్దు నిర్బంధంగా చదువుకోవలసివచ్చినది- ఎన్నియో మార్లు ప్రజలు విజ్ఞప్తులు పంపుకొన్నారు- మరియు జిల్లాలలోని సభల ద్వారా ఈ నిర్బంధముతో అగించవలయునని కోరినారు కాని ప్రభుత్వము వారు పట్టించుకొనలేదు- ఉర్దువరకు ప్రజలందరికి కన్న పూర్వం నుంచి కచ్చేరీలలోను గ్రామాధికారులదప్తరాలు తెలుగులోనె ఉండేవి. ఇతర సమానా రాష్ట్రాలలో కర్నాటక ప్రాంతాలలోని వారి భాష లోనే వ్రాయుచున్నారు. కాని ఈ సంవత్సరము క్రొత్త ప్రధానామాత్యుల గ్రామాధికారులు 3. మాసముల సంవత్సరములలో ఉర్దు నేర్చుకోవలయును- మరియు దప్తరాలు సాధ్యమైనంతవరకు యీ సంవత్సరము నుంచే ఉర్దులో వ్రాయవలయునని మూడు సంవత్సరముల వరకు పూర్తిగా ఉర్దులో వ్రాయవలయునని గస్తీ జారీచేసినారని తెలిసినది.

ఇప్పుడు ప్రజా ప్రతినిధుల అభిప్రాయ స్వాతంత్ర్యము ఇచ్చుచున్నాటేని ఉపసంహరించుకొనుటకు తగు ప్రయత్నము జరుపవలయును- ఇంకొక విచిత్రము పటేలు పట్వారీల బాధలు- తమ ప్రభువుగారు ఇందుమిషమైతో ఇంకరగా ఆజ్ఞల ప్రసాదించి చెయొచ్చరిక న్యాయముగ అగునం కా సాహసింపరని తలచుచున్నాము-

ఇట్లు,
రాజేశ్వరరావు, వెంకట్రావు,
రామచందర్ రావు

---

### వృత్తిభేదముచే బహిష్కారము

"ప్రజా వ్యాసములో గోలకొండపత్రిక 1-6-41 సోమవారము) ఉదరపోషణార్థము భిన్నవృత్తుల నవలంబించినవారిని బహిష్కరించిరనియు, ఇట్లు బహిష్కరింపబడినవారు, కుమ్మరిజాతివారే అనియు, వ్యాపారము సాగించుటయే, ఈ బహిష్కారమునకు కారణమనియు, ఇట్లు ఈ భాగము బహిష్కరింపబడి సుమారు రెండు సంవత్సరములు కావచ్చినదనియు తెలిపిరి.

౧ ఇట్లు తైనయెడల, రెండు సంవత్సరములకు పూర్వము వీరు క్షుమ్మరజాతివారే నా? అట్లైనచో యేమి ఆధారములు?

౨ ఈ వృత్తి అవలంబించినది ఇతరకులము వారా? లేక ఇతరపరిసర గ్రామములలోనా?

3 ఈ వృత్తిని అవలంబించినంతమాత్రమున బహిష్కారము జరిపినవారు ఎవరు? ఏ గ్రామము వారు?

దయచేసి మాయొక్క అన్ని ప్రశ్నలకు ఉత్తరములు ఇదే పత్రికాముఖమున తెలుపగలరు. ప్రస్తుత మీరు తెలిపినమాదిరిగా వీరు రెండు సంవత్సరములపూర్వము కుమ్మరులగుదురు. కుమ్మరులైన కుమ్మరవారితో బంధుత్వముండవలయును- ఇటులే మైనా సంబంధ బాంధవ్యము లున్నయెడల తెలుపగోరుచున్నాము-

లక్ష్మీనారాయణజోషి.
హైదరాబాదు

---

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర ఆషాఢ శు॥ ౧౫ సోమవారము

# కమ్యూనిస్టులపై నిషేధము తొలగింపు

నేటియుద్ధము అనేక విచిత్రమైత్రులను సృష్టించుచున్నది. ఫిన్లాండుతో యుద్ధముచేయుచున్న మొదటిరోజులలో రష్యానుగురించి బ్రిటిషుప్రభుత్వ నౌకాశాఖమంత్రిగా చులకనగా మాట్లాడిన చర్చిలుగారు ప్రధానమంత్రియైనతర్వాత ఆదేరష్యాతో నాజీలబలమును నిర్మూలించుటయను సమాన ప్రయోజనమును సాధించుటలో మైత్రిని కుదుర్చుకొనినారు. కమ్యూనిస్టు రష్యాయనిన అనుమానదృష్టితో చూచుచుండు బ్రిటను నేటి యుద్ధభారముచే ఎంతదూరముమారినది! ఇపుడు మనఇండియాలో ప్రభుత్వము వారు ఇక్కడికమ్యూనిస్టు పార్టీపైనను, వారి పత్రికలపైనను నిషేధములనుతొలగించి యుద్ధములో వారల సహకారమును పొందుటకు సంసిద్ధులైనారు.

రష్యాతో బ్రిటిషువారు మైత్రి కుదుర్చుకొనినవిషయమై అనుకొనువారలచే అది, జర్మనీ పోలెండుమీదికి దూకుటకు ముందే జరుగవలెనని విమర్శించబడుచుండినట్లే మన ఇండియాలో కమ్యూనిస్టులపై నిషేధముల తొలగింపుకూడ, ఇంకను చాలకాలముముందే, అనగా రష్యాతో బ్రిటిషువారు మైత్రిని చేసికొన్నవెంటనే ఇండియాలోని కమ్యూనిస్టులు ఇపుడుయుద్ధము ప్రజాయుద్ధమైనదనియు, అందువల్లఇపుడు భారతీయప్రజలు నాజీజమును, ఫాసిజమును నిర్మూలించు సమానకార్యమందు మిత్రమండలివారికి యుద్ధసహాయము చేయవలెననియు అభిప్రాయమునకు వచ్చినప్పుడే-జరిగియుండవలసినది. అప్పుడే ఆ నిషేధముల తొలగింపు జరిగియుండినచో ఈపాటికి భారతదేశమందు కమ్యూనిస్టులు అద్భుతమైన నేషనల్‌ఫ్రంటును ఏర్పరచి ప్రజలందరిని నాజీజము, ఫాసిజములబలముల నెదుర్కొని సంహరించుటకు తగినవిధమున తయారు చేయగలుగుటలో చాల గొప్ప విజయముపొంది యుండెడివారు.

కాని బ్రిటిషుజాతియొక్క ముఖ్యప్రకృతులలో నొకటి మందగతియైయున్నది. ఇదివారి సంస్థలన్నిటియందును ప్రతిబింబించుచునేయున్నట్లు చరిత్రతేటపరచుచున్నది. ఇపుడు కమ్యూనిస్టులపైనిషేధముతొలగించేరోజు వచ్చుసరికి దేశముయొక్క ఎదుటనుండు కార్యక్రమములలో కాంగ్రెసుపక్షమున 'గాంధిమహాత్ముని సత్యాగ్రహ సూచన' యొకటి ప్రకాశమునకువచ్చినది. మిత్రమండలివారికి సంపూర్ణ యుద్ధసహాకారమును చేయు ప్రయత్నములో కమ్యూనిస్టులు, ఆర్. యస్. నింబ్‌కర్‌గారు చెప్పినట్లు ఈ సత్యాగ్రహోద్యమమునుకూడ ఎదుర్కొనవలసివచ్చినది. అందువల్ల వారల యుద్ధసహాకార ప్రయత్నములు కొండపైకి ఎక్కునంత అవస్థతో కూడినవగుచున్నవి. అయినను ఇప్పటికైనను కమ్యూనిస్టులపై నిషేధము తొలగించబడినదను ట బ్రిటిషువారికెంతయో అనుకూలమైన సంగతి.

మన నిజాంరాష్ట్రములోకూడ ఇటీవల మన ప్రభుత్వమువారిచే నిర్బంధితులైయున్న కొందరు ఈయుద్ధములో మిత్రమండలికి సహాయము చేయవలెనను అభిప్రాయమునకువచ్చి అట్లుచేయుటకు అవకాశమునకై ఎదురుచూచుచుండగలరు. మ. ఘ. స. నిజాంప్రభుత్వమువారును అట్టిసందర్భములను వెంటనేపరిశీలించి అటువంటివారలను నిర్బంధమునుండి విడుదలచేయుట మిత్రమండలివారి యుద్ధానుకూలచర్యలకు సహాకారి కాగలదు.

---

## కాంగ్రెసుకు బ్రిటిషు లేబరీపార్టీ బెదిరింపు

లండనులోజూలై ౨౨వ తేదిన బ్రిటిషు లేబరుపార్టీజాతీయకార్యనిర్వాహకసమితి సమావేశము జరిగినది. ఆసభలో యీక్రిందిరీతిగా ఒకతీర్మానము చేయబడినది:—

ఇండియాలో ప్రజలకన్ని సౌకర్యములను ఇచ్చి యూరు స్వాతంత్ర్యమును దీర్ఘ్నవలెనని బ్రిటిషు లేబరుపార్టీవారు ముఖ్యముగాకోరుచున్నారు—కనుక భారతరాజకీయనాయకులును బ్రిటిషు ప్రభుత్వమువారికివిరుద్ధమైన సమాధానముకలిగించుటకుమరల ప్రయత్నము జరుగవలెనను తీర్మానము ముందటిల జరిగిన బ్రిటిషు లేబరుపార్టీవారి సభలో ఆమోదింపబడెను— ఈసభవారుఅరీతిగానే సేకరించి భారతీయ నాయకులను బ్రిటిషుప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఇపుడు కాంగ్రెసువారు ఇండియాలో మరల సమిష్టిసత్యాగ్రహమును ప్రారంభించినయెడల ఇండియాలోమిత్రమండలివారి యుద్ధకార్యములకు అమిక్కిలిగ ప్రతిరోధముకల్పకలుగును, ప్రపంచములోఅన్నదేశాలకు స్వాతంత్ర్యముకల్గించుటకు మిత్రమండలివారిప్పుడు ఈ యుద్దేశాలను రోజూచాలాత్త్రమగా పోరాడుచున్నారు. ఇటువంటిసమయములో కాంగ్రెసువారు సత్యాగ్రహము ప్రారంభించుటకునిశ్చయించుట ల్లనే రాజకీయములో తమబాధ్యతను వారుగ్రహించుటలేదని స్పష్టముగా తెలియుచున్నది, వీరిటుచేసిన ఇండియాను యుద్ధమునుండి రక్షించి స్వాతంత్ర్యము కలుగజేయుటయేగాక యుద్ధదోరణి స్వాతంత్ర్యమునకుభంగముచేయుటకుకూడ విరోధము కలుగును.

---

## చల్లపల్లియెస్టేటులో వ్యవసాయపుకూలీల సత్యాగ్రహము

చల్లపల్లిఎస్టేటులోమంగళాపురము గ్రామములో జొర్జన్యము [illegible] ఆక్రమించిరని [illegible] కూలీలను [illegible] అరెస్టు చేయారని [illegible] వారిగడిదిలోకి [illegible] ప్రకటించబడెను— [illegible] కూలీలు— [illegible] భూములలో ప్రవేశించకుండా [illegible] చల్లపల్లిజమీందారుగారు [illegible] మేజస్ట్రేటు [illegible] గారు [illegible] ౧౪౪వ సెక్షను [illegible] పెట్టారు

పోలీసు [illegible] యిద్దరు [illegible] పోలీసు [illegible] గ్రామమునకు [illegible] శ్రీ [illegible] పోలీసు [illegible] సత్యాగ్రహము [illegible] చేశారు.

[illegible] అభూములలో [illegible] స్త్రీ [illegible]

[illegible] సత్యాగ్రహం చే [illegible] పోలీసు [illegible] అరెస్టు [illegible] వచ్చినది—

ఆంధ్రపత్రిక—

---

## గాంధిమహాత్ముని క్రొత్తఉద్యమము

### భారతజాతీయతయొక్క పిలుపని మున్షీగారనుట

కె-యం-మున్షీగారుపత్రికకు ఈక్రిందిప్రకటనఁ జేసినారు:—

అహింసగాతిరుగుబాటుచేయుటకై కార్యనిర్వాహకసమితి నిర్ణయించుకొనుటనుగురించి ఎవరికి ఎట్టిఅభిప్రాయమును ఆట్టిచర్యలోకవిరుద్ధముగాని అసంభావ్యముగాని సాధారణముగా మానవులుసున్న నః గాని, పరిశీలించి భారతీయునికున్నుగాని గ్రహించగలశక్తిజన్మసిద్ధముగ లేనివారలకని పించి నట్లనిపించవచ్చునేమోగాని అట్టిదిఎంతమాత్రము కాదు—

౧౯౩౯నవంబరులో కాంగ్రెసు రాష్ట్రములలో మంత్రిపదవులను వదలి పెట్టినపుడు అది ఇపుడుండుటచేకేంద్రకార్యసమితిలో తనకుభాగమిచ్చినచో అధికారస్థానములలోనేయుండి యుద్ధముచేయుటకిష్టమునని తెలిపినది— అయినదీనిగడ్డలోనందుమునకు అపజయమొక్కటేదను ప్రకృతిసిద్ధబుద్ధిలో బ్రిటను కాంగ్రెసు మాటనుసరించిఅలోచించుటకైనను సిద్ధపడకపోయినది—

౧౯౪౦లో ఫ్రాన్సులొంగిపోయెను— భారతదేశపుకడుపులోనే పేరులతోకూడ అదరిపోయెను—కేంద్రమునందు ఏదోయొకరూపమున జాతీయప్రభుత్వము నేర్పాటుచేసినచో బాధ్యతవహించుటకు కాంగ్రెసుసిద్ధపడెను—జాతీయప్రభుత్వమునైనను దాదాపుఇపుడున్న రాజ్యాంగమునకు లోబడియిచ్చినసంతృప్తిచెందుటకు కాంగ్రెసు సిద్ధపడెను—కానిఅప్పటికి బ్రిటనుకు తనచేతిలోనుండు పుకార్లుతప్పనిని ధైర్యముకుండెను—

రాజ్యాంగాభివృద్ధినిరోధించుటకు ముస్లింలీగు ప్రోత్సహించబడినది— కేసుభేదములనుకలిగించెను—కానిమీరుఐకమత్యముపొందినచో మీకుస్వాతంత్ర్యమిచ్చెదము—అనుఅసాధ్యసూత్రము భారతదేశమును బెదరించుటకును, అసంతృప్తిచెందియున్నప్రపంచాభిప్రాయమును శాంతింపజేయుటకును కనిపెట్టబడినది— అంతటఆగస్టునెలలో చెప్పిన మాటచేయుద్ధముచేయవలెనుకోరిక చప్పబడునట్లు చేయబడినది—

౧౯౪౨ప్రారంభములో మలయాశ్రీలంకసైరంగూను బ్రిటను పోగొట్టుకొన్నతర్వాత భారతజాతీయకాంగ్రెసుమహాసభ తనస్వాతంత్ర్యపతాకమునుదించుటకును దానినిర్మాతయగు గాంధిమహాత్మునివదలిపెట్టి శైప్రాయికిగల వీటోఅధికారమును ఉపయోగించకుండునట్టు సంప్రదాయమునుఏర్పరచేపక్షములో ఇతరపక్షములవారలతోకలిసి శైప్రాయిగారి కార్యసమితిలో చేరుటకును అంగీకరించినది— కాని అసూచనను పరిహసించి బ్రిటను భారతదేశమునందుండే అందరికి నిశానెక్ట్ర్స్టేనియు భారతజాతికాదనియు తలచెను—

ఇంతకాలము ముందియు [illegible]భేదము కలిగించుఅభిప్రాయములను పోషించుచునేయున్నది—అట్లుచేయుటవలన లాభమునున్నట్లుతోచి బ్రిటను అట్లుచేయుచున్నది— దానిమూలమున సమర్థతానస్థితినికూడ నిర్ణయించువారలనిఅనేకపర్యాయములు ప్రకటనలు చేయబడినవి— క్రిప్సుగారిసూచనలలోకూడ భేదతంత్రము ఒక సిద్ధాంతమునగొప్పపేరుతో గౌరవస్థానమునొసగబడినది— ఈబీజమును కోయవలెనని యీనాటినారు— భవిష్యత్తులో భారతదేశము అల్లకల్లోలములను అరాజకపరిస్థితినిఅనుభవించవలసినగతిపట్టినది— ఇవన్నియు చాలక భారతదేశమునకు యుద్ధములో పాల్గొనవలెననిఎంతకోరికయున్నను పోయినమాటేదక్కుగాఅమెరీగారి యీమాటలను పడవలెనివచ్చినవి—

అంతటక్రిప్సుకిందభారతదేశపుగొప్పజాతీయసంస్థయొక్క ఓర్పు భగ్నముకాసాగెనువచ్చెననిసచో భారతదేశములో మానవత్వముతగ్గియుండవలెను—కాబట్టి భారతదేశమునుండి వెడలిపొండు' అనుప్రచారము సంపూర్ణముగా బ్రిటిషుప్రభుత్వపుఅధికారులచేత కల్పించబడినపరిస్థితిలో భారతదేశజాతీయ [illegible]ఏవిధమునైనరక్షించుకొనుటకు యత్నించుచు పెట్టుచున్నకేకయైయున్నది.

ఇంతవరకుసహాకారముచేస్తునని భారతదేశము చెప్పినప్రతిసాటను బ్రిటను పరిపాలించుచున్నఅధికారులు తృణీకరించినారు—అట్టిఅధికారుల మాటయేగాని బ్రిటిషుపత్రికల ఘోష మరొకటికాదు—పత్రికలుఇపుడు బ్రిటిషునిధానముయొక్క లోకసామాన్యఫలితమేనని చెవరుకొనినట్లు ఘోషించుట నిజముగాఆశ్చర్యకరము— ఆబ్రిటిషు పత్రికలలోనిమాటలను మనకుచిల్లరచిల్లరగామాత్రమేపంపించుచున్నారు ఆమాటలన్నిటినిమాచినచో "మీప్రయత్నముసఫలముకాదు లేనిచో ఆపానుగాగలరు— మీమింతవరకుండినంతకంటె తక్కువపడుచున్నంతకంటె ఆజసాంఇంకనుచెడుచుండవచ్చును" అనుద్దిస్తుందట ప్రతిరొక్క [illegible] ప్రజలనులుపున్నట్లు జర్మనీకూడ

ప్రతిరోజున్న ఫ్రాన్సుతో తాముతేలినచో రష్యాతారం ఫ్రాన్సునంతయుఆక్రమించియుండెడివారలనుముందుకు, రెండవతేదునగా మరింతదెబ్బయొగముపట్టునచే బెదరింపు చాలనీచమైనపని—దానికల్పధీనుడు తనవిధిని చేయకమానడు—

క్రిప్సుగారిరాయబారముకుముందు భారతీయాభిప్రాయము అత్యధికముగాబ్రిటనుకు అనుకూలమైయుండెను—అతర్వాతనుండి ఆయభిప్రాయముచాలఅధికముగామారినది—అదియిపుడుప్రదమునగాలేదు— అది బ్రిటిషువారికి అనుకూలముగాలేదు—

వాగ్దానములనుతిరస్కరించుట' దాస్యముతోఅంగీకరించుట వర్ణములనుబట్టి భేదముచేయుపద్ధతి, అంతముకాకుండుట—ఇంతకంటె మించినభవిష్యత్తుదవముఁగఅదని భారతదేశము ఆశయించుకొనరాదనేభావమును బ్రిటనుదేశపు అమెరీలు కలిగించియున్నారు,

బ్రిటిషు సామ్రాజ్యములోనే భారతదేశము స్వతంత్రమై యుండవలెనని తలచువారలకూడ తమవిశ్వాసమునకు క్రొత్తఆధారముకొఱకైవెదకవలసినఅవసరమేర్పడునట్లు చేయబడుచున్నది—అటువంటిస్థితిలో కాంగ్రెసుయొక్క చర్య ఆశ్చర్యము నెలకలిగించవలెను!

---

## కాంగ్రెసు తీర్మానము పార్లమెంటుసభ్యుల చర్చ

జూలై ౨౧వతారీఖున బ్రిటిషు పార్లమెంటు సభ్యులు ప్రత్యేకముగ పార్లమెంటుభవనంలో సమావేశమైనారు. ఈసమావేశంలో ఇండియామంత్రి అమెరీగారు భారతరాజకీయ పరిస్థితులనుగురించి విస్తారముగుప్రకటన గావించిరి.

స్వాతంత్ర్యసంపాదనకై కాంగ్రెసువారు వర్ధాసమావేశంలో ఆమోదించిన తీర్మానమునుగురించియు, ఈతీర్మానము ఫలితముగ గాంధిగారు ఆసహాయోద్యమముప్రారంభించినఏర్పడగల పరిస్థితులుగూర్చియు ఈసమావేశములోవివరముగ చర్చలుజరిగినవని తెలియుచున్నది—

---

## ఆజాదుగారిఅస్వస్థత

మౌలానా అబ్దుల్ కలాంఆజాదుగారు ఢిల్లీనుంచిరైలుబండిలో లాహోరునకు వచ్చుచుండగా నేబండిలో ఆకస్మికముగా జ్వరముచాలా యధికమయినది, మౌలానా ఆజాదుగారు లాహోరుచేరగానే ఒక డాక్టరు పరీక్షచేసినాడు—కొన్నిరోజులవరకు మీరుసంపూర్ణమైనవిశ్రాంతి తీసుకొనవలెను—మీరిప్పుడు రాచీకి వెళ్ళకూడదని యొక డాక్టరుచెప్పినాడు

కానిప్పుడుకరాచీకిచేరవీలులేదుకనుక సింధురాష్ట్రపుకాంగ్రెసుపార్టీ నాయకులును సింధుఅసెంబ్లీకాంగ్రెసుసభ్యులు సింధు ప్రధానమంత్రి ఖానుబహాదరుఅల్లాబక్సుగారును వతీరాలీగారును వెంటనే లాహోరువచ్చితనతో మాట్లాడవలెనని ఆజాదుగారు వారికందరికిని తంతివార్తను పంపిరి.

---

## అమెరికాబ్రిటనుల నౌకా సంపత్తిస్థితి

వాషింగ్టను:జూలై ౨౨—

యుద్ధముప్రారంభమైననాటినుండి జూలై ౨వ తారీఖుతో ప్రారంభమైనవారములోనే అసాధారణనౌకానష్టముకలిగినదని అమెరికా వారినౌకాశాఖప్రకటించినది.

అక్షరాజ్యాలవారుముంచుచున్న నావలలెక్కకంటె అమెరికా బ్రిటనుదేశాలందు నిర్మాణమగుచున్న నావలలెక్క ఎక్కువయైయున్నదట— యుద్ధనిర్వహణానికిమిక్కిలి ఆవశ్యకమగు సామానులేయుకమీదట నావలలో రవాణాగావింపబడుచున్నవి.

---

## అపూర్వమైన శస్త్రచికిత్స

న్యూయార్కు, జూలై ౨౧

యుద్ధపత్రికలలోపనిచేయుచున్న ఒకయువకుని హృదయకోశముపై వైద్యచరిత్రలో ఆపూర్వమైనశస్త్రచికిత్సచేసి, అతనికిప్రాణదానము చేయించినారు.

పక్కఎముకలనుతొలగించి గుండెకు సర్జనులుఏదుపుట్టినారు, ఈశాస్త్రచికిత్సలో గుండెలోనుంచి పైకిచీకిరక్తాన్ని, రోగిచేయ్యి [illegible] అతని శరీరములో ప్రవేశపెట్టినారు.

---

## జంగ్ కైషేక్ గారి రాయబారి

క్రొత్తఢిల్లీ జూలై ౨౩

మార్షల్‌జంగ్ కైషేక్ గారిదూతయగు కర్నల్ యూగారు ఆజాద్ నెహ్రూగార్లను కలుసుకొనివారి అభిప్రాయములను షేక్‌గారికి తెలిపినట్లు తెలియుచున్నది—

షేకుగారి రాయబారి ప్రస్తుతంబ్రిటిషుఅధికారుల అతిథియైయున్నను అతడు అన్నిశాఖల రాజకీయనాయకులనుని రభ్యంతరముగ కలిసి మాటాడును—

నేడురాజకీయములలో గల్గినసంచలనమునత్వరనిర్ణయమునకు మార్గమగునాయనువిషయము ఇంకనుపరిశీలింపబడుచున్నది— భారతదేశసమస్యను గూర్చి చుంగ్‌కింగ్‌లోను వాషింగ్టన్‌లోను ప్రముఖులు చర్చించుచున్నారు—

---

## జవహర్లాలు ప్రబోధము

మీరటులో జూలై౧౯వతేది సాయంకాలము పురమందిరమునందుబహిరంగసభలో పండితజవహర్లాలునెహ్రూగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

రష్యాఅత్యంత ప్రబలముకాకుండ, రష్యాను జర్మనీకొక్కటేయుండవలెనే ఆశతోను, అమెరికాఅత్యంత ప్రబలముకాకుండా జపానుతోక్కటేయుండగలదనే ఆశతోను, జపానువారి కోరికలను జర్మనులకోరికలను బ్రిటిష్‌వారు చాలాకాలముఆలించి లాలించుచున్నాను వారిఆటసాగినట్లుఅవకాశములొసంగిరి బ్రిటిష్ వారితోరతనికాంగ్రెసు సభవారు మొకటి నుండియుఖండించుచునేయుండిరి అట్టిదోరణిని బ్రిటిష్‌వారలు అంటించనందుకుప్రతిఫలమునువారిప్పుడనుభవించుచున్నారు బ్రిటిష్‌వారుసకాలంలోనే వివేకంతో ప్రవర్తించియుండినయెడల, అనేకఆరిష్టములురాకుండాకాగియుండెడివి వారుకాంగ్రెసుసభవారికోరికల నిడేర్చియుండినయెడల, మనదేశము ఈయుద్ధములోవిజయమునభించుటకు అత్యధ్భుతముగా పనిచేసియుండెది—"

---

## ఆర్యప్రాదేశిక ప్రతినిధి సభ ఎన్నికలు

తేది 3-౪-౪౨ గురువారం సుల్తాన్ బజార్ హైదరాబాదునందలి "ఆర్యప్రాదేశిక ప్రతినిధి సభ" కార్యాలయమున శ్రీ ఎం-యస్- చంద్రపాల్ గారిఅధ్యక్షతన సాధారణసభసమావేశమై ఆగామిసంవత్సరమునకై క్రిందిప్రకారము కార్యనిర్వాహకుల ఎన్నికలుచేసెను.

౧-అధ్యక్షులు శ్రీశంకర్ రావు బూర్గావుంకరు బి-ఏ-ఎల్-ఎల్-బి-గారుబారిష్టా ఎట్లా. ఎం-ఎల్-సి-గారు,

౨-ఉపాధ్యక్షులు:-శ్రీడాక్టరు సి. ఆర్-రామకృష్ణారెడ్డి-బి.శర్మ "సిద్ధాంతరత్న" ఎం-బి-బి-ఎం-డి- గారు.

3-ప్రధానమంత్రి శ్రీఎం-యస్- చంద్రపాల్ గారు,

౪-ఉపమంత్రి:-శ్రీకే- మోహన్‌లాల్‌శర్మగారు,

౫-కోశాధ్యక్షులు:-శ్రీబి ప్రేంజీ గారు

సాధారణసభ్యులు శ్రీపప్పుశివశంకర రావుజీ, వకీల్ హైకోర్టు (నిజామాబాదు)

౨-శ్రీ వెం-డి-వి-స్వామిజీ ఆర్యప్రచారక్ (నిజామాబాదు)

3-శ్రీ-ఎచ్-రమేశచంద్రజీ.

౪-శ్రీ వెం-శ్రీనా: జీశర్మ(ప్రచారమంత్రి

౫-శ్రీ వి- వీరభద్రరావుజీ,

౬-శ్రీగుమ్మడి నారాయణరెడ్డి గారు, (బొల్లారం).

౭-శ్రీయన్-నర్సయ్య గారు,

౮-శ్రీ-వి-వెంకటరావుజీ,

౯-శ్రీ ఎం-కె-బాలయ్య గారు,

౧౦-శ్రీవెంకటరెడ్డి గారు (యాద్గిరు),

౧౧-శ్రీరంగకృష్ణశేషాచార్యులవారు (కళం,)

౧౨-శ్రీ భాగ్యముకుందగుప్తజీ గారలు—

... ...

## శోకసభ

ది ౨౪ 3-౪-౨ సోమ శుక్రవారము ఆంధ్రనగరఆర్యసమాజ్యము! ఆర్యసమాజ్ బొల్లారంనగరాలశరపున శ్రీ డి-ం-స్వామి ఆర్యప్రచారకు గారి (దయానందఆశ్రమప్రచారకులవారి) అధ్యక్షతలో శోకసభజరిగెను-ఈసభలో శ్రీ [illegible]రెడ్డిగారి [illegible] నప్పుగారు [illegible] ౪-౪-౪౨ని వారంబద్దపురంలో స్వర్గస్థులైన సందర్భములో వారికొరకు శోకప్రకటనచేస్తూ మృతులాత్మ శాంతిని [illegible] ప్రార్థించెదరు—

[illegible]

# బ్రిటిషు లేబర్ పార్టీపై డాక్టరు పట్టాభిగారి కటుకువిమర్శ

## డెయిలీహెరాల్డు ఆక్షేపణలకు సమాధానము

బందరు పట్టణము జూలై ౨౨

వర్ధాతీర్మానమును నిరసించుచు బ్రిటిషువారి "డెయిలీ హెరాల్డు" పత్రిక ప్రధాన వ్యాసమును వ్రాసినది. దానికి డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారీరీతిగా ప్రత్యుత్తరమును ప్రకటించినారు:— [illegible]

యుకులందరు మొదట గ్రామాలలో నివసించినవారే, జనసామాన్యమునకు చేరినవారే కమూకజనసామాన్యముయొక్క దుస్థితి భారతనాయకులు తెలుసుకొనగలిగినంత బాగుగా విదేశీయులెవరును తెలుసుకొనజాలరు. [illegible]

### శ్రీ సత్యమూర్తి గారు

"డెయిలీ హెరాల్డు" వ్యాఖ్యపై శ్రీ సత్యమూర్తిగారొక ప్రకటన చేయుచు [illegible]

### జర్మనీకి జపానునుండి ముఖ్యయుద్ధవస్తువులు

[illegible]

### బ్రిటిషుజపానీయులకై దీల వినిమయము

[illegible]

### ఉత్తరాఫ్రికా కాలనీలభివృద్ధికై ఇటలీ, ఫ్రాన్సుల ఒడంబడిక

[illegible]

# స్థానిక వార్తలు

౫-౫-౯ నిజాం ప్రభుత్వము వారి బావులు ప్రత్యేకముగాభయొక్క ౧౩౫౧ ఫ. నివేదికమా రాష్ట్రశాసనసభకు పంపబడినది. దానిలో క్రొత్తబావులను త్రవ్వించిన కోటులలోను పాతదిగుడుబావులను చేదుడుబావులుగా మార్చిన కోటులలోను నాలుకరుఫ్రపుగుకరా, మున్నగుజిల్లాభారము లైనరోగముల బాధానుండి ఉపశమనము కలుగునట్లు తెలుపబడినది. [illegible]

నిజామాబాదు జిల్లాలో [illegible]

హైద్రాబాదునగరంలో [illegible]

హుస్సేన్‌సాగర చెఱువుకట్టపై [illegible]

ఇప్పుడు హైద్రాబాదులో ప్రత్యేకపు పెంకటి [illegible]

ఉస్మానియా విద్యాపీఠ కళాశాలలో [illegible]

ఉస్మానియా విద్యాపీఠపు ప్రొఫెసర్ [illegible]

# హైద్రాబాదుబజారుధరలు

౨౨-౧౦-౧౩౫౧ ఫ.

పల్లా ౧కి ౧౬౦ సేర్లతూకము ధరలిస్తి

విత్తనము — పల్లా ౧కి ధర — రూ. అ. పై

[illegible]







## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1948 సంవత్సరపు 3 o/o డిబెంచరు బాండ్లు కొనువారికి సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకప్రకటన.

(1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1940 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటించబడినటులు ప్రకారం [illegible]

(2) [illegible] 100 [illegible]

(3) [illegible]

(4) [illegible] 1 1/2 [illegible]

(5) [illegible]

(6) [illegible] 2 1/2 [illegible]

(7) [illegible]

హైదరాబాదు-దక్కను } మేనేజరు,

[illegible] కె. జె. వికార్

## జోధ్‌పూర్ పరిస్థితులు

వర్ధాగంజు, జూలై౨౦

ద్వారకానాథ్ కచ్రూగారు సేవాగ్రామం ఆశ్రమానికి వెళ్ళినారు—వారు బీకార్ కు వెళ్ళి, అక్కడనుండి జోధ్‌పూర్ పరిస్థితులను కనిపెట్టి వాటినిగురించి నివేదికను పంపవలెనని గాంధీగారు కోరినారు. ఢిల్లీ [illegible] శ్రీప్రకాశముగారు జోధ్‌పూరుకు వెళ్ళి, అక్కడి పరిస్థితులను పరిశీలించవలెనని గాంధిగారు ఆజ్ఞాపించినారు. కచ్రూగారు బీకార్ లో ఉందురు.

కచ్రూ, శ్రీప్రకాశముగార్లు ఆశ్రమములో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ [illegible] కచ్రూగారు బీకార్ కు, శ్రీప్రకాశముగారు జోధ్‌పూరుకు వెళ్ళిరి.

### జోధ్‌పూర్ ప్రభుత్వచర్యలపై ఖండన

కలకత్తా జూలై౨౦-

కాంగ్రెసు కార్యసమితి సభ్యులు డాక్టర్ శ్రీప్రఫుల్లచంద్ర ఘోష్ గారి అధ్యక్షతక్రింద మార్వాడీ [illegible] మందిరంలో [illegible] జోధ్‌పూర్ ప్రభుత్వ [illegible] ఖండించుచు తీర్మానించినారు.

జోధ్‌పూర్ రాజ్యబాధితుడు జయనారాయణ్ [illegible] [illegible]

జోధ్‌పూరు [illegible] జోధ్‌పూరు రాజ్యంలో [illegible] [illegible] వారు తీర్మానించిరి.

### రెండవ యుద్ధరంగమునకై

రూజ్వెల్టుగారికి ౧౦,౦౦,౦౦౦ మంది కార్మికుల విజ్ఞప్తి

[illegible] రూజ్వెల్టుగారికి ఒక విజ్ఞప్తిని పంపించినారు.

"మిత్రరాజ్యాల [illegible] రెండవ యుద్ధరంగము ప్రారంభించుట అవసరము" అని విజ్ఞప్తిలో గలదు.

### హెస్‌ను పంపినది హిట్లరేనట

[illegible] హెస్ [illegible] హిట్లరు [illegible]

[illegible]

## మహాత్ముని నూతనోద్యమ లక్షణాలు

—

అలహాబాదు, జూలై౧౯

రాబోయే సత్యాగ్రహోద్యమ స్వరూపంగురించి ఇప్పుడు కొంత తెలుపగలము. ప్రజోద్యమానికి అవసరమైనవన్నీ ఇందులో ఉండగలవు. హింసకంటె కూడా అహింస పటుతరమైనదని ప్రపంచమంతటికీ చాటాలని గాంధీజీ పట్టుదలతో ఉన్నారు. ఇండియా మహానగరాలలో ఈ ప్రజోద్యమ ప్రతిధ్వనించగలదు. ఇండియన్ సంస్థానాలను [illegible] వ్యాపిస్తుంది.

గవర్నమెంటు ఉద్యోగులు, ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నవారు అధికారులు [illegible] కోరవచ్చునని [illegible] నిర్ణయించబడలేదు.

పన్నులనిరాకరణ, ఉప్పుపన్నుకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలయినవన్నీ ఏ.ఐ.సీ.సీ. సమావేశం అయిపోగానే ప్రారంభం కాగలవు. [illegible] ఉండి.

ఈసారి, నాయకులు [illegible] గాంధీగారు [illegible] అందుకే [illegible] కాంగ్రెసు [illegible]

—(అంధ్రపత్రిక)

## శరణాగతులు

### గాంధీమహాత్మునిప్రత్యుత్తరము

"హరిజన్"పత్రికలో గాంధీమహాత్ముడిట్లు వ్రాసెను:—

ఈ దేశమునకు శరణాగతులుగా [illegible] కాంగ్రెసు [illegible]

[illegible]

## ధాన్యపు వర్తకుల సమ్మె

బొంబాయినగరపు ధాన్యపువర్తకుల సంఘము జూలై ౧౯వ తేదీ సమావేశమై బొంబాయి నగరములోను దానిపరిసరములలోను ఉండే ధాన్యపువర్తకులు జూలై ౨౨, ౨౩ తేదీలలో తమవ్యాపారము [illegible] బంధుచేయవలెనని తీర్మానించిరి. హర్తాలు ఉద్దేశ్యము దిల్లర్ వర్తకులకు చాలినంతధాన్యమును [illegible] ఎన్నిమార్లు [illegible] ప్రభుత్వమువారు చర్యగైకొనందుకుగలిగిన ఆగ్రహమును తెలియచేయుటయే. సాధారణంగా బొంబాయినగరంలోను దానిపరిసరాలలోను [illegible] ప్రభుత్వమువారు నిర్ణయించినధరకంటె ఎక్కువధరలకు [illegible] చేయుచున్నారు. [illegible] అమ్మకము జరుగుచున్నది.

### సర్ విజయరాఘవాచార్య [illegible]

[illegible]

## భారతదేశానికి మూడురాజ్యాల గ్యారంటీ

[illegible] "స్టార్ ఆఫ్ ఇండియా" [illegible]

[illegible]

### సింహాచలానికివిద్యాధికారము

[illegible]

## రోగులకు సౌకర్యము

[illegible] డాక్టర్ రత్నం [illegible] మెడికల్ హాల్ [illegible] హైదరాబాదు-దక్కను

# హరిజన్ పత్రికను ప్రభుత్వం నిషేధిస్తే?

## గాంధిమహాత్ముని సమాధానము

హరిజన్ పత్రికను ప్రభుత్వమువారు నిషేధించి అంతరింపజేసిన యెట్లు? అని చాలామంది గాంధిమహాత్ముని ప్రశ్నించుచున్నారు, అందుకు సమాధానముగా మహాత్ముడు హరిజనపత్రికలో యిట్లువ్రాసినారు,–

"హరిజన్ పత్రికను ప్రకటించరాదను నిషేధాజ్ఞ ప్రభుత్వమువారు తయారుచేయుచున్నారనియు, అవి జారీచేయబడుటకు సిద్ధముగానున్నవనియు వదంతులు కలవు, గాని హరిజన్ పత్రికానిషేధమును గూర్చి ఎవరును ఆందోళన పడ నవసరము లేదని విన్నవించుచున్నాను– పత్రిక అణచివేయబడవచ్చును. అటువంటి ఆజ్ఞ రాగానే పత్రికను నిలిపివేయవలసినదిగా హరిజన్ పత్రిక నిర్వాహకులకు తెలియజేయడమైనది. అట్టి ఆజ్ఞ నుల్లంఘించి కాసనాతిక్రమణ చేయుట సత్యాగ్రహోద్యమములో విభాగము కాదు.

హరిజన్ పత్రిక అంతమొందునుగాక! కాని, నేను జీవించియున్నంతవరకు అపత్రికవలన వ్యాపింపజేయబడు మహోపదేశము మాత్రము అంతరింపజాలదు, శరీరమునశించినను ఆత్మ అక్షయముగా నేయుండును. అపత్రికా సందేశము కోట్లకొలది ప్రజలద్వారా ప్రచారముకాగలదు.

భారతమాతబిడ్డలమని చెప్పుకొనెడి కోట్లకొలది హిందువులు, ముసల్మానులు ...

సమర్థించుచు, సత్యమునుకప్పిపుచ్చి యీ ఆంగ్లో యిండియనుపత్రికలు నానాటికి బ్రిటిషువారియెడల ద్వేషబీజములను వెదజల్లుచున్నవి–ఇట్టిఆధోగతిని అరికట్టుటకొరకే నేను కృషిచేయుచున్నాను–నేను దుర్బలుడనైనను, యీ యుద్యమములో నేనులీనమై ఆత్మార్పణచేసి పనిచేయుచున్నాను. సామ్రాజ్య నిరంకుశత్వమునుండి భారతదేశమునకువిమోచన కలుగజేయుటకై యీ యుద్యమము అక్కరకువచ్చెనెడల బ్రిటిషువారిపక్షమున అత్యంతసమర్థముగా యుద్ధసహాయము చేయుటకుకూడా ఈయుద్యమము ఉద్దేశింపబడినది–కాబట్టి 'హరిజన్' పత్రికను వారుఅంగీకరింపజేసితే వారుతుదముట్టించునది ఏదో వారే గ్రహింతురుగాక–

పైఅధికారులవలన, ఏవిధమైన అనుమతులు అవసరము లేకుండానే హరిజన్ పత్రికలో ప్రకటింపబడువ్యాసముల విషయములో నేనెక్కువనిగ్రహమును అవలంబించుచున్నాను– మనసైనికసంచార వ్యవహారములను గూర్చిగాని, సైనిక స్థావరములనుగూర్చిగాని, శత్రువులకు ఉపయోగ్యములగు విషయములను నేనిసైనను గాని నేనెరిగినంతవరకుపత్రికలో ప్రకటింపనిచ్చుటలేదు. కంగారుపుట్టించేవిషయములుగాని అతిశయోక్తులుగానిపత్రికలో ప్రకటింప బడకుండునట్లు గాచాలాజాగ్రత్త ...

# వర్ధా తీర్మానములో రాయబారముల కవకాశము

## కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

క్రొత్తఢిల్లీ జూలై ౨౦

"మహాత్మాగాంధి, పండిత నెహ్రూగారు చేసిన ప్రకటనలనుచూచినతర్వాత కాంగ్రెసుతో రాయబారములను బట్టుట కు మరిఅవకాశము లేనేలేదని కొన్నివర్గాలలో భావించుచున్నారు రాయబారాలకు నిజంగా ఇక అవకాశములేనట్టేనా?" అని కాంగ్రెసుఅధ్యక్షుడైన మౌలానా అజాదు గారిని అసోసియేటెడ్ విలేఖరి జూలై ౨౦ వ తేది ప్రశ్నించగా, ఇందుకుమౌలానా అజాదుగారు ప్రత్యుత్తరమునిట్లుచెప్పిరి–

భారతదేశ స్వాతంత్ర్యానికి సంబంధించినంతవరకు రాయబారాలకు అవకాశములేదు– భారతదేశస్వాతంత్ర్యము ఒక మూలసూత్రము– దానికి మిత్రరాజ్యాలుపూర్తిగా ఆమోదముతెలుపవలెను. ఇక యుద్ధకాలములో జరుగవలసిన తాత్కాలికమైన ఏర్పాటులకు సంబంధించినంతవరకు ఒకవిధానమును కాంగ్రెసుకార్యసమితి తీర్మానమే సూచించుచున్నది. దీనివిషయములో రాయబారాలకు తావులేదనిఅనలేము ఉవిధమైన వ్యవహారములు రాయబారాలద్వారా నేపరిష్కారం కాగలవనుటలో వాకెట్టిసందేహము లేదు"

ప్రశ్న–"భారతదేశ స్వాతంత్ర్యమును ...

# తిలక్ స్మారకదినము

# జర్మనుసేనలు విషవాయువును ప్రయోగించవు–

# సంస్థాన ప్రజాపరిషత్తు

# భారతదేశంలో పూర్వం ప్రజా స్వామ్యము

... అధ్యక్షులైన శ్రీ పర్రికాళంపంతులు గారిట్లు చెప్పినారు,–

ప్రజాప్రభుత్వవిధానమనగా ఏమిటో కూడా భారతీయులకిదివరకు తెలియదు: బ్రిటిషువారే దానినిపుడు భారతీయులకిస్తున్నారు.అని ఆమేరీగారన్నారు. ఇది కేవలమూ నిజముకాదు, పూర్వకాలములో ఇండియాలో ప్రజాప్రభుత్వం ఉండేది– మైవారికి వదలినవారికందరికీ వోటు హక్కుకూడా ఉండేది– కంచీపురమునకు చేరువనున్న ఒకస్థలములోనున్న శిలాశాసనములో యీవిషయముస్పష్టము గానున్నది. ఆ మేరీగారు దానినిస్వయముగా చూడగోరినయెడల నేనుదానిని ఆమేరీగారికి చూపిస్తాను– దానివల్ల ఆమేరీగారి అజ్ఞానము పూర్తిగా తొలగుతుంది."

(ఆంధ్రపత్రిక)

# డాక్టర్ సుబ్బరాయన్ గారి కుమారుని జాడలేదు

మదరాసులోని డాక్టర్ పి. సుబ్బరాయన్ గారి కుమారుడు మేజర్ కుమారమంగళం కనిపించుటలేదని, సుబ్బరాయన్ గారికి తెలియచేయబడినది. ఆయనయుద్ధఖైదీగా పట్టుబడియుండవచ్చునని అనుకొనుచున్నారు,

చందా వివరాలు
సం॥రము చందా ౭ హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, ౩-౧౦-౦ ,,
బ్రిటిషిండియాలో సం॥ చందా ౬ కల్దారు
విడిపత్రిక ౦-౧-౨
పాతపత్రిక వెల ప్రత్యేకము

# గోలకొండపత్రిక
# Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

**Volu 17 — No 24** | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* **27—7—1942**


## యుద్ధానంతర పునర్నిర్మాణ విధానము

బ్రిటిషువిదేశాంగమంత్రి సూచనలు

[illegible]

## చార్ మినార్ సిగరెట్ కార్ఖానా పనివారల కోర్కెలు

[illegible]

# కమ్యూనిస్టు పార్టీపై నిషేధపు రద్దు

## భారతప్రభుత్వ ప్రకటన

జూలై ౨౩ తేదిన భారతప్రభుత్వమువారీ క్రిందివిధముగా ఒకప్రకటనచేసిరి;—

భారతదేశములోనికమ్యూనిస్టుపార్టీవారు చేయుచున్న ప్రకటనబట్టియు పార్టీసభ్యులకుపంపుచున్న లేఖలనుబట్టియుచూడగా వారివైఖరిలోమార్పుగానవచ్చినది- ఇప్పుడుజరుగుచున్న యుద్ధము ప్రజలకుసంబంధించినదనియు, ఇందులో భారతీయులుస్వాతంత్ర్యానురక్తిగల మిత్రమండలిదేశములతో చేరి యీ యుద్ధములో తోడ్పడుట భారతీయులకుమంచిదనియు, వారునమ్ముచు యుద్ధప్రయత్నములో సహాకారము చేయుటకుతమ సర్వశక్తులనువినియోగించుటకు అవకాశమిచ్చినచో [illegible] ఈ పార్టీసభ్యులకునిరోధమునుతేమియులేకుండ స్వాతంత్ర్యమునిచ్చినచో ప్రజలకు యీ యుద్ధముయొక్క అర్థమేమిటో తెలియజెప్పి [illegible] ప్రజలలోచేయునట్లును వారుతమకార్యవిధానముప్రకటించిరి- ఈవిధముగా వారుతమఉద్దేశాలను ప్రకటించుటకును భారతప్రభుత్వములో వారుపాల్గొంచుచు ఆయుద్దేశాలనుఆచరణలో పెట్టుటకు స్వాతంత్ర్యము నివ్వవలెనని కోరుచున్నారు- అందుచేత ఆపత్కాలముస్వల్పకాలంగా [illegible] పనిచేయవీలగునట్లు కమ్యూనిస్టుపార్టీమీదను, ఆపార్టీపత్రికలగు "దినేషనల్ ఫ్రంటు" "దినవ్యాయుగ్" అను వాటిమీదనున్న నిషేధాజ్ఞలను తొలగించ నిశ్చయించుకొన్నారు-

భారతప్రభుత్వమువారును రాష్ట్రీయప్రభుత్వములను యుద్ధప్రయత్నాలలో సహాయముచేయ

[illegible] గోరిన కమ్యూనిస్టుపార్టీకి సంబంధించిన వారిని కొందరిని నిర్బంధమునుంచి విడుదలచేసిరి- వీరిపై నిరోధములున్న తొలగించిరి- ఇకముందుకూడ ఈపద్ధతి [illegible] పరిశీలించుచు క్రిమినలునేరములు చేసినను దౌర్జన్యపునేరములతో సంబంధములేకుండిన వారివిషయముకూడఆలోచించుచు సత్వరము గాఆచరణలో పెట్టెదరు-

ఈవిధముగా విడుదలయైన వారు యుద్ధప్రయత్నాలలో హృదయపూర్వకముగా సంపూర్ణ సహాయము చేయుటకే తమస్వాతంత్ర్యమువల్ల వినియోగింతురని భారతరాష్ట్రీయ ప్రభుత్వములవారు విశ్వసించుచున్నారు-

### ప్రభుత్వోద్దేశం

భారతదేశపుకమ్యూనిస్టుపార్టీపై నిషేధమును తొలగించుచు భారతప్రభుత్వంచేసినప్రకటన ఇండియాలో,ఆండనులోనుకూడా [illegible] ప్రకటింపబడినది-

ఇండియాప్రభుత్వమువారి [illegible] గోపాలాచారి యమ్-యం-జోషి, ఆర్ యస్ నింబ్ కర్, జమ్నదాస్ మెహాతీ గారు మెచ్చుకొన్నారు-

ఆర్-యస్-నింబ్కార్ గారు గావించిన ప్రకటనలో కుదకిట్లు చెప్పినారు; "కమ్యూనిస్టులు [illegible] స్వాతంత్ర్యము [illegible] గాంధిజీ [illegible] నిరోధింపుటకు ఉపకరించగలదని నాకునమ్మకమున్నది-"

## గాంధీ సేవా సంఘ సభ్యుని నిర్బంధము

గాంధీసేవా సంఘసభ్యుడును,ఖాదీప్రతిష్ఠాపనాసంస్థాపకుడునగు సతీష్ చంద్రదాసుగుప్తాఅనువారు నోయాఖలీప్రాంతమున ఆరునెలలనుంచి ప్రచారము చేయుచుండగా జూలై ౨౩ తేదిన నోయాఖలీ జిల్లా మేజిస్ట్రేటుగారు గుప్తాగారిని ౨౪ గంటలలోగ ఆప్రాంతములనుం డిపోవలసినదిగా ఇండియారక్షణచటము ప్రకారము ఉత్తరువు గావించిరి- అట్టియాజ్ఞనుపాటింపకపోవుటచె గుప్తాగారిని అరెస్టుచెసినట్లు కలకత్తావార్త చెరెను-

వీరేగాక మరినల్వురు ఇట్టియాజ్ఞలకు గురియయిరి- వారుగూడ నోయాఖలీ జిల్లాలోని పెనీనుంచి ౨౪ గంటల లోగా పోవలసినదిగా ఆజ్ఞలువెలువడెను- వారు గుప్తాగారిసహాచరులని తెలియుచున్నదట- ఈనల్వురును ఆరునెలలవరకు ఎవరిగ్రామములలో వారుండవలెనని ఆయాజ్ఞలో తెల్పబడెనట-

[illegible]

## గాంధిమహాత్ముడు

జపానువారిపట్ల సహాయనిరాకరణము

ఒకఅమెరికావిలేఖరికి గాంధిమహాత్ము [illegible] ప్రశ్నోత్తరములుజరిగినవి-

వి-జపానుసేనలుఇప్పుడు ఇండియాసరిహద్దులో [illegible] బ్రిటిషువారుఇండియాదేశమునుంచి వెళ్ళిపోవలెనని మీ అభిప్రాయమా?

మ- [illegible] యుద్ధమునకు మిత్రమండలిసేనలు ఇండియాలోవుండవలెనని [illegible]

వి-జపానువారుఇండియాను [illegible] భారతీయులువారిపట్లకూడా సహాయనిరాకరణపద్ధతి నవలంబించవలెనని మీఅభిప్రాయమా?

మ-మిత్రమండలిసేనలు యిండియాలో ఉండి జపానుసేనలతోయుద్ధము చేయుచున్నయెడల, [illegible] వారుఇండియాను [illegible] అప్పుడు ప్రజలందరుకూడ జపానువారిపట్ల సంపూర్ణమైన సహాయనిరాకరణపద్ధతి నవలంబించ [illegible] ప్రజలందరిని కోరుదును ఇదినిశ్చయము-

[illegible]

## ప్రకటన.

బుక్సెల్లర్లకు,మరియు,ప్రింటర్లకు-

### మంచి అవకాశము·

మాచేగుణించబడిన పంచాంగములు మున్నగునవి గత ౮ సంవత్సరములనుండి ప్రసిద్ధిబొంది వేల్వ్రతులు విక్రయింపబడుచున్నవి- ఇప్పుడుమావద్దశక: ౧౮౬౫ సుభాను సం॥ శక: ౧౮౬౬ తారణ సం॥ బుక్కుసైజుపంచాంగములు మరియు పాకెటుఘంటలపంచాంగములు ౧౯౪౩ సంవత్సర డైరీకిఉపయోగపడుగంటలపంచాంగము ౧౯౪౩ సం॥ క్యాలండర్లు మున్నగునవన్నియు మావద్ద గుణించబడి సిద్ధముగనున్నవి- అచ్చువేయించుకొని ప్రకటించుకొను ప్రకాశకులకు ప్రతులు ఉచితముగ నొసగబడును- వివరములకు వ్రాయుడు-

విలాసము-
భో॥ వేంకటరాజేశ్వర జోస్యుషి-
శంకరంపేట వయా జోగిపేట
నైజాం-






Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L